ప్రజాశక్తి

మంగళవారం 11 జులై 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

గుంటూరు ధర్నాకు హాజరైన అంగన్వాడీలు

గుంటూరులో నల్ల చీరలతో అంగన్వాడీలు, నాయకుల నినాదాలు

8 లో

నరసరావుపేటలో ధర్నాకు హాజరైన అంగన్వాడీలు

అంగన్‌వాడీల పోరు నినాదం

- కలెక్టరేట్ల వద్ద 36 గంటల ధర్నా ప్రారంభం
- గుంటూరు, పల్నాడులో భారీగా హాజరైన కార్యకర్తలు, ఆయాలు
- ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోవాలని నాయకుల డిమాండ్

దశాబ్దాలుగా పని చేస్తున్నా అస్తుబిస్తుగా బతుకులీడ్వాల్సిన దుస్థితి నుండి తమ బయట పడేయాలని అంగన్వాడీలు మరోసారి పోరుకేక వినిపించారు. కనీస వేతనం ఇతర చట్టబద్ధమైన సదుపాయాలు కల్పించాని, పని ఒత్తిడి, రాజకీయ వేధింపుల నుండి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌ల వద్ద సోమవరం 36 గంల మహాధర్నాను ప్రారంభించారు.

నరసరావుపేట ధర్నా శిబిరంలో రాత్రి వేళ

విద్యారుణ చెక్కులు అందిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

రైతు బిడ్డల విదేశీ విద్యకు రుణం

సహకార విద్యాజ్యోతి పథకానికి మంత్రి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రైతులకు పంట రుణాలే సరిగా పుట్టని నేపథ్యంలో వారి సేద్యపు అవసరాలతో పాటు రైతు బిడ్డల ఉన్నత, విదేశీ విద్యకు రుణాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిందని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకును (జిడిసిసిబి) రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అభినందించారు. జగనన్న సహకార విద్యాజ్యోతి పథకం భవిష్యత్తు సమాజంలో తప్పకుండా ఒక రోల్‌మోడల్ అవుతుందని అన్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేని రీతిలో జిడిసిసిబి రూపొందించిన జగనన్న సహకార విద్యాజ్యోతి పథకాన్ని బ్యాంకు ఆవరణలో మంత్రి సోమవారం ప్రారంభించారు. బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా సహకార రంగం బలోపేతమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర సహకార శాఖ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో సహకార రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ రైతుబిడ్డల విదేశీ విద్యకు వ్యవసాయ భూములు, వారికి సంబంధించిన స్థిరాస్తుల తనఖాపై రుణం ఇస్తున్న ఏకైక బ్యాంకు తమదేనని చెప్పారు. ఇప్పటి వరకు 20 సంఘాలకు రూ.40 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గత 2లో

పల్నాడులో వర్షాభావం

నిరాశజనకంగా సాగు - గుంటూరు జిల్లాలో మెరుగు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

చిలకలూరిపేట ప్రాంతంలో పొలాలు

పల్నాడు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇంతవరకు ఆశాజనకమైన పరిస్థితి కన్పించడం లేదు. గుంటూరు జిల్లాలో వర్షాలు ఆశాజనకంగా ఉన్నా పల్నాడు జిల్లాలోని దాదాపు 20 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు సాగు పనులు ఊపందుకోలేదు. పల్నాడు జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో పత్తి సాగవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 35 వేల ఎకరాల్లోనే సాగైంది. మిగతా పంటలన్నీ 100 ఎకరాల్లోపే సాగు చేశారు. పల్నాడు జిల్లాలో జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను గడచిన 10 రోజుల్లో కేవలం 36.1 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. అంతేగాక పలు మండలాల్లో కనీస వర్షపాతం నమోదు కాలేదు.

సత్తెనపల్లి, అచ్చంపేట, ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లో ఆశాజనకమైన వర్షాలు కురవగా మిగతా ప్రాంతాల్లో దాదాపు 70–80 శాతం లోటు ఉంది. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాల్లో భారీ లోటు కన్పిస్తోంది. గత నెలలో చిలకలూరిపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కురిసిన వర్షాలతో ఈ ప్రాంతాల్లో పత్తిసాగు ప్రారంభించారు. మిగతా పంటలపై రైతులు ఆచితూచి అడుగు వేస్తున్నారు. మిర్చి సాగుకు ఇంకా సమయం ఉందని చెబుతున్నారు. జలాశయాల్లో నీరు ఉంటేనే మిర్చి సాగుకు రైతులు మొగ్గుచూపుతారని అధికారులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు కొన్ని మండలాల్లో ఒక మోస్తరుగా వర్షం కురిసింది. దాచేపల్లిలో అత్యధికంగా 9.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలో దాదాపు 22 మండలాల్లో ఈనెలలో వర్షపాతంలో ఇప్పటి వరకు భారీ లోటు కన్పిస్తోంది.

మరోవైపు గుంటూరు జిల్లాలో వర్షాలు 2లో

24 గంటల ఉచిత మందుల కౌంటర్

జిజిహెచ్ అత్యవసర విభాగం వద్ద ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)ఃలో 24 గంటలు పనిచేసే మరో మందుల కౌంటర్‌ను ఔషధ శాస్త్ర విభాగం హెచ్ఒడి డాక్టర్ కె.శంకర్ సోమవారం ప్రారంభించారు. అత్యవసర విభాగం సమీపంలో ఈ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అత్యవసరం విభాగం నుంచి పాత ఆసుపత్రి భవనంలో ఉన్న 13వ మందుల కౌంటర్‌కు వెళ్లి మందులు తీసుకోవడం కష్టంగా మారిందని, రోగులు, సహాయకులు ఇబ్బందులు పడ్డారని, అందుకే ఇక్కడ ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు.

పాముకాటుకు బాలిక బలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాము కాటుతో చిన్నారి మృత్యువాత పడిన ఘటన గుంటూరు నగరం వేళంగిణి నగర్ 5వ లైను, 3వ అడ్డరోడ్డులో సోమవారం సాయంత్రం జరిగింది. ఇంట్లో నిద్రిస్తున్న నిరీక్షణ (13)ను పాము కాటువేసింది. చుట్టుపక్కల వారు గుర్తించి బాలికను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స చేసే క్రమంలో మృతి చెందింది. బాలిక నివశిస్తున్న పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండటం, పిచ్చిమొక్కలతో ఈ ప్రాంతం అంతా నిండి ఉండటంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పిచ్చిమొక్కలను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను కోరినా పట్టించుకోలేదని అంటున్నారు. అయితే ఇటీవల పిచ్చిమొక్కలను తొలగించామని, బాలిక ఇంటికి సమీపంలో పాడుబడిన ఇల్లు ఉండటం వల్ల అందులో పాములు ఉండి ఉండవచ్చునని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. మృతురాలి తండ్రి నల్లపు చంద్రశేఖర్ ఫిర్యాదుపై కార్పొరేషన్ అధికారులు విచారణ ప్రారంభించారు.

2వ పేజీలో...

పురుగుల మందు తాగి యువ ఉద్యోగిని ఆత్మహత్య

21 నుండి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు

సిబ్బందికి శిక్షణలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

పల్నాడులో వర్షాభావం

(మొదటి పేజీ తరువాయి)

ఆశాజనకంగా ఉన్నాయి. గుంటూరు జిల్లాలో జూన్ నెల మొత్తం 97.1 మిల్లీ మీటర్లవర్షం కురవాల్సి ఉండగా ఇప్పటివరకు 105.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జులైలో 164.9 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 10 రోజుల్లోనే 128.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అయితే గుంటూరు జిల్లా పరిధిలో కేవలం 200 ఎకరాల్లోనే వరి సాగైంది. పల్నాడు జిల్లాలో అనావృష్టి పరిస్థితి ఏర్పడితే తెనాలి డివిజన్‌లో వెదపద్ధతిలో వరిసాగు చేసిన ప్రాంతాల్లో వర్షపు నీరు పొలాలను ముంచెత్తి పైరు నీటమునిగి నష్టం వాటిల్లింది.

ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అత్యధికంగా దుగ్గిరాలలో 78.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొల్లిపరలో 70, మంగళగిరిలో 69, తాడేపల్లిలో 52, తాడికొండలో 43 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఎక్కువ మండలాల్లో వర్షాల పరిస్థితి ఆశాజనకంగా ఉండటం వల్ల పత్తి, మినుము, పెసర, నువ్వు, జ్యూట్, జనుము పంటల సాగు క్రమంగా ఊపందుకుంటుందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

రైతు బిడ్డల విదేశీ విద్యకు రుణం

(మొదటి పేజీ తరువాయి)

మూడున్నరేళ్లలో బ్యాంకు టర్నోవర్ రూ.2200 కోట్ల నుంచి రూ.5500 కోట్లుగా వృద్ధి చెందినట్లు తెలిఆరు. బ్యాంకు సిఇఒ కృష్ణవేణి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఒక్కో విద్యార్థికి రూ.30 లక్షల వరకు ఇస్తున్నామని, దీన్ని రూ.40 లక్షల వరకు పెంచుతున్నామని ప్రకటించారు. అనంతరం విదేశీ విద్యకు అర్హత పొందిన రైతు బిడ్డలకు చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గం ఎన్.రామయ్య, కె.హరిబాబు, గోవిందనాయక్, వెంకటేశ్వరరావు, కోటేశ్వరమ్మ, ఏడుకొండలు, బ్యాంకు డీసీఓ వీరాచారి, మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు, ఏఎంసీ సెక్రటరీ ఐవి రావు, బాలాజీ పాల్గొన్నారు.

అమరావతి మండలంలో పర్యటన

ప్రజాశక్తి - అమరావతి

మంత్రి గోవర్ధన్‌రెడ్డి అమరావతి మండలంలో పర్యటించారు. నరుకుళ్లపాడు సొసైటీలో రైతులకు పంట రుణ పత్రాలను అందించారు. అమరావతిలోని సీడ్స్ టెస్టింగ్ సెంటర్, ఫర్టిలైజర్ టెస్టింగ్ సెంటర్, పెస్టిసైడ్స్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించారు. పొందుగలలో నర్సరీని సందర్శించారు. జూపూడిలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రైతులకు తైవాన్స్ స్ప్రేయర్‌లను పంపిణీ చేశారు. అత్తలూరులో ఆర్గానిక్స్ కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి పాల్గొన్నారు. సుమారు 80 శాతం రైతులకు విత్తనాలు, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారానే అందుతున్నాయన్నారు. అందుకే రైతు భరోసా కేంద్రాలు ప్రపంచంలోనే అత్యుత్తమ అవార్డుకు ఎంపికైనట్లు చెప్పారు. అనంతరం కిసాన్ క్రెడిట్ కార్డులకు సంబంధించి 3,671 రైతులకు రూ.57. 61 కోట్లు అందజేశారు. 194 స్వయం సహాయక గ్రూపులకు రూ.22.27 కోట్ల చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణా నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగుకు నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అత్తలూరుకు రూ.5 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైందన్నారు. కార్యక్రమంలో క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇ.సాంబిరెడ్డి, నాయకులు ఎన్.విజయసాగర్‌బాబు, జెడ్‌పిటిసి ఇ.కరుణకుమారి, సచివాలయ కన్వీనర్ ఎన్.రాంబాబు, బి.హనుమంతరావు పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి ఆరీఫ్‌హఫీజ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక గుంటూరువారితోటలో ఈనెల 2వ తేదీన దొంగతనం కోసం వెళ్లి వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో నిందితుడు రావిపాటి జగదీష్‌ను అరెస్టు చేసి రూ.88 వేలు నగదుస్వాధీనం చేసుకున్నట్టు అర్బన్ ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ సోమవారం తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలాఉన్నాయి. ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం శివరామపురం గ్రామానికి చెందిన జగదీష్ గత కొంత కాలంగా గుంటూరులో సంచరిస్తూ దొంగతనాలకుపాల్పడుతున్నారు. జులాయిగా తిరుగుతూ కష్టపడకుండా డబ్బు సంపాదించేందుకు దొంగతనాలను ఒక వృత్తిగా ఎంచుకున్నాడు. ఈనెల 2వ తేదీన ఉదయము 11.00 గంటల సమయములో గుంటూరు వారితోట ఆదిత్య హాస్పటల్ వద్దకు వెళ్తూ ఉండగా ఒక వద్ధురాలు తన ఇంటి వద్ద ఒంటరిగా ఉండటం గమనించి ఆమె వద్ద ఉన్న ఆభరణాలను దొంగిలించాలని రెక్కి నిర్వహించాడు. ఆమె ఇంటిలోనికి వెళ్లి ఆమెను తన వెంట తెచుకున్న సుత్తి తో తల పైన కొట్టి ఆమెను చంపి ఆమె వద్ద ఉన్న మెడలో ఉన్న బంగారపు గొలుసును దొంగలించి, ఇంటిలో మచం మిద ఉన్న మతురాలు పర్సు లో ఉన్న బంగారపు చెవి మాటిలు నగదు రూ.1200 దొంగిలించాడు. అనంతరం పరారయ్యాడు. మూడో తేదీన ఒంగోలులోని ఆటిక గోల్డ్‌లో తాకట్టు పెట్టి రూ.లక్షా 43వేలు తీసుకున్నాడు. గతంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో అనేక నేరాలకు పాల్పడ్డాడు. వ్యసనాలకు అలవాటు పడి ఒంటరిగా ఉండే మహిళలు ఉండే ఇల్లు వెతికి వారిని చంపి వారి వద్ద ఉన్న బంగారూ నగలు దొంగలించి వాటిని బయట అమ్ముకొని ఎక్కువ డబ్బులు సులభంగా సంపాదించేందుకు ప్రయత్నిస్తుంటాడు. పద్మ సప్లయర్ అను సున్నపు పని సామానులు అద్దెకు ఇచ్చే షాప్ లో ఒక సుత్తి అద్దెకు తీసుకుని పనికి వెళ్తున్న వాడిగా నటించి ఈనెల 2న ఒంగోలు నుంచి గుంటూరు వచ్చాడు. గుంటూరు కు రైలు లో వచ్చి గుంటూరులో రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండుకు నడుచుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యంలో ఒక డాబా మీద సుమారు 60 సంవత్సరాలు వయసు కలిగిన అడమనిషి ఒంటరిగా కన్పించడంతో ఈ నేరానికి పాల్పడ్డాడు. అదనపు ఎస్‌పి శ్రీనివాసరావు, ఎఎస్‌పి నచికేట్ షిల్కే ఆధ్వర్యంలో కొత్తపేట సిఐ అన్వర్ భాషా ,ఎస్ఐ ఎస్.కె.ఎం.డి.మేరాజ్ కేసుదర్యాప్తు చేస్తున్నారు.

తెలుగుయువత కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్ర 2 వేల రోజులకు చేరుకుంటున్న సందర్భంగా సోమవారం సాయంత్రం తెలుగు యువత నాయకులు కాగడాల ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో సాయిబాబా రోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువనేతకు సంఘీభావంగా కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల

రోటరీ కార్యక్రమాలు సేవాభావంతో ముడిపడి ఉంటాయని ఎన్జీ రంగా అగ్రి కల్చరల్ యూనివర్శిటి డైరక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సాయంత్రం రింగ్ రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల శాఖ 36వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తగా రైతులకు మేలు చేసే సంకల్పంతో అవకాశం ఉన్నంత మేరకు పని చేస్తున్నట్లు తెలిపారు. ఆధునికి సాంకేతిక పరిజ్ఞానానికి రైతులు ఇంకా దూరంగా ఉన్నారని అన్నారు. మెలకువలు తెలుసుకుంటేనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించ ‘వచ్చని సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్‌వలి, కోశాధికారిగా పందిరి నరసింహారావు తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

విజయవాడ సిపికి చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారులను కొట్టిన అవినాష్‌గుప్తా పైన 307 కేసు నమోదు చేసి బాధితులు అయిన గిరిరాజు శశి, ఆనంద్‌కు పరువునష్టం కింద ఒకొక్కరికి రూ.కోటి అవినాష్ నుండి ఇప్పించి వారితో పాటు చేనేత వస్త్రాలు అమ్మిన వారికి ఆవస్త్రాలకు వెంటనే డబ్బులు ఇప్పించాలని విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్‌ను చేనేత ఐక్య కార్యాచరణ నాయకులు సోమవారం కోరారు. అవినాష్‌తో పాటు ఇంకొందరు వారిని కొట్టడం బెదిరించటం వీడియో ద్వారా చిత్రీకరించి ప్రపంచానికి తెలియజేశారని, వారిని కూడా పట్టుకొని కేసు పెడతామని కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వై.కోటేశ్వరావు, కో-కన్వీనర్లు పి.బాలకృష్ణ, ఆర్.పూర్ణచంద్రరావు, పి.నాగేశ్వరరావు, కె.కోటేశ్వరరావుచ డి,కుబేరస్వామి, డి.రామారావు పాల్గొన్నారు. అవినాష్ గుప్తా దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం ఆలయ సిల్క్ షాపు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శంకర్రావు, యువజన అధ్యక్షులు కె.క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు పి.మహేష్, ఎం.సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విజయవాడ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

యువ ఉద్యోగిని ఆత్మహత్య

ప్రజాశక్తి - రెంటచింతల

కరిష్మా (ఫైల్)

పురుగుల మందుతాగి యువ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పాల్వాయిగేటులో సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని తుమ్మకోటకు చెందిన ఎస్‌కె కరిష్మా (24) అగ్రికల్చర్ డిప్లొమా చేశారు. 2019 ఆగస్టులో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించి అప్పటి నుండి పాల్వాయిగేటులోనే పని చేస్తున్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో పని చేస్తున్న కరిష్మా సోమవారం మధ్యాహ్నం ఆర్‌బికె పక్కనే ఉన్న సచివాలయంలోకి వెళ్లి తలుపులు వేసుకుని శీతలపానియంలో పురుగు మందు కలిపి తాగారు. అనంతరం ఈ విషయాన్ని మరో ఉద్యోగికి ఫోన్ ద్వారా చెప్పడంతో వారు హుటాహుటిన అక్కడికొచ్చారు. అప్పటికే స్పృహతప్పి పడిపోయారు. వెంటనే కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తీసుకెళ్లాలని చెప్పారు. నరసరావుపేటకు తీసుకెళ్లే క్రమంలో మార్గం మధ్యలో కరిష్మాను మృతి చెందారు. మృతురాలి తండ్రి మహ్మద్ జాన్ టైలర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఆత్మహత్యపై తమకు ఫిర్యాదేమీ అందలేదని ఎస్ఐ సమీర్‌బాష తెలిపారు. మృతదేహాన్ని మండల వ్యవసాయాధికారి బి.బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచి జి.నాగలక్ష్మి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు.

200 యూనిట్లు దాటితే సబ్సిడీ కట్

ప్రజాశక్తి - మంగళగిరి : స్థానిక పావురాలు కాలనీకి చెందిన సింహాద్రి మరియమ్మ జులై నెల కరెంట్ బిల్లు రూ.1029 వచ్చింది. దీనిపై ఈనెల 9న ప్రజాశక్తి కథనం ప్రచురించింది. దీనిపై విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.సత్యనారాయణ సోమవారం స్పందించారు. ఎస్సీలైనా 200 యూనిట్లకు మించి వాడితే బిల్లు వస్తుందని తెలిపారు. మరియమ్మ ఇంట్లో మూడు ఫ్యాన్లు, మూడు లైట్లు, ఒక కూలర్ ఉన్నాయని, అందుకే బిల్లు వచ్చింతని పేర్కొన్నారు.

21 నుండి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు

ప్రజాశక్తి-గుంటూరు

శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటరు నమోదు అధికారి గుంటూరు ఆర్డీఓ ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి ఏఇఆర్‌ఒలకు, సూపర్‌వైజర్లకు, బిఎల్‌ఒలకు సోమవారం కలెక్టరేట్‌లో శిక్షణా తరగతులు నిర్వహించారు. తరగతులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బూత్ లెవల్ అధికారులందరూ ఈనెల 21 నుండి ఆగస్టు 28 వరకూ వారి పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించి, అర్హత కలిగిన కొత్తగా నమోదు కావాల్సిన ఓటర్లను నమోదు చేయటం, గ్రామం నుండి శాశ్వతముగా వదిలి వెళ్లిన వారిని, మరణించిన వారిని తొలగించటం, ఇంటి నంబర్లు, ఇతర వివరాలలో ఉన్న తప్పులను సవరణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందరూ బిఎల్‌ఒలు ఓటరుల జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలని సూచించారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉండవల్లి సెంటర్‌లో నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి సెంటర్‌లో సోమవారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అర్థ గంట పాటు వాహనాలు కదలక రోడ్డుపై నిలిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విజయవాడ వైపు హోసన్న మందిరం దాటి మంగళగిరి వైపు పెట్రోల్ బంకు పోలకంపాడు వరకు, అమరావతి రోడ్డులో అయ్యప్పస్వామి గుడి వరకు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వర్షానికి రోడ్లు చిత్తచిత్తడిగా మారడంతో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు మరింత ఇబ్బందులు పడ్డారు. సెంటర్‌లో ఎదురెదురుగా ఒకేసారి వాహనాలు వచ్చి నిలిబడటంతో ఎవరికి వారు వెనక్కి తగ్గకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ నియంత్రణకు ఉండవల్లి సెంటర్‌లో పెద్ద రింగ్ ఏర్పాటు చేసి 12 గంటల పాటు ట్రాఫిక్ పోలీసులు నియమిస్తే ట్రాఫిక్ సమస్య ఉండదని స్థానికులు భావిస్తున్నారు. నెలలో ఒకసారైనా ఉండవల్లి సెంటర్‌లో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు తిప్పలు తప్పడంలేదు. సెంటర్‌లో ట్రాఫిక్ నిలిచిపోవడంతో విజయవాడ, మంగళగిరి, అమరావతి వైపు వెళ్లాంటే వెళ్లలేక అనేక మంది వెనుదిరిగి వెళ్తున్నారు.

గంజాయి కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గంజాయి కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన ద్విచక్ర వాహనం, రూ.80వేల విలువైన 2.20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ జేడీ మహేష్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని నవులూరు ఎస్ఈబీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన గంజాయి కేసు వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తుటిక మనీష్ కుమార్, గుండ్ల సందీప్ లు కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి లోని ఓ అపార్ట్‌మెంట్ లో నివశిస్తున్నారు. మనీష్ కుమార్ వడ్డేశ్వరం కెఎల్ యూనివర్సిటీ లో బీకాం చదువుతుండగా సందీప్ అదే కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఇరువురు గత కొంతకాలంగా మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో పాటు సులభ సంపాదనకు అలవాటు పడ్డారు. విశాఖపట్నం, ఒరిస్సా కు చెందిన కొందరి గంజాయి స్మగ్లర్లతో పరిచయం పెంచుకుని తాము విద్యను అభ్యసించే యూనివర్సిటీ లోని తోటి విద్యార్థులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నిఘా పెట్టిన ఎస్ఈబీ అధికారులు పక్కా సమాచారంతో మెరుపు దాడి నిర్వహించి మనీష్ కుమార్, సందీప్ లతో పాటు వారి వద్ద గంజాయి కొనుగోలు చేస్తున్న దాసరి శ్రీకాంత్, వనమా విజయ వర్ధన్ లను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఈబీ ఈఎస్ అన్నపూర్ణ, సీఐ మారయ్య బాబు, ఎస్ఐ మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఈబీ జేడీ మహేష్

మహిళపై దాడి కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి -వినుకొండ: మహిళపై దాడి కేసులో ముద్దాయికి వినుకొండ జూనియర్ సివిల్ చర్చ్ కోర్ట్ న్యాయమూర్తి ఆరు నెలలు జైలు శిక్ష, 6000 రూపాయలు జరిమానా విధించారు. పొలం వివాదంలో వినుకొండ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దేశరెడ్డి పద్మావతిని ఆమె అన్నయ్య వెంకటేశ్వర్ రెడ్డి రాయితో ఆమె తలపై కొట్టి గాయపరిచిన కారణంగా 25 మే 2016 న వినుకొండ పోలీసులు కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసు విచారణలో వెంకటేశ్వరరెడ్డి ముద్దాయిగా నిర్ధారణ కావడంతో అతనికి ఆరు నెలల జైలు, ఆరువేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

గృహిణి ఆత్మహత్య

ప్రజాశక్తి-దుగ్గిరాల: ఆర్థిక ఇబ్బందులకు అనారోగ్యం తోడు కావడంతో మానసికంగా కుంగిపోయి, ఇద్దరు పిల్లల తల్లి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం దుగ్గిరాలలో జరిగినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుగాలి కాలనీకి చెందిన దొంతల శైలజ (28) ఎలుకల మందు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. భర్తకు గుండెకు సంబంధించిన జబ్బుతో బాధపడుతున్నాడు, ఈక్రమంలో రెండు రోజుల క్రితం ఎలుకల మందు తాగింది. మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆదివారం మృతి చెందింది. . స్థానిక ఎస్సై ఎ.శ్రీనివాస్ రెడ్డి సోమవారం కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

హత్య కేసులో భర్త అరెస్టు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

దాదాపు నాలుగేళ్ల క్రితం జరిగిన హత్య కేసులో ప్రత్తిపాడు పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి ఎండి మహబూబ్ బాషా సోమవారం ప్రత్తిపాడు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2019, నవంబర్ 14వ తేదీన ప్రత్తిపాడు మం డల కేంద్రంలో సాని వెంకట్రావు, తన భార్య సీతారావమ్మ దుకాణం దగ్గరకు వెళ్లి వస్తుండగా ఆమెను గడ్డ పలుగుతో తలపై మోదడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వెంకట్రావు అక్కడి నుండి పరారయ్యాడు. అప్పటినుంచి పోలీసులకు కనిపించకుండా తిరుగుతున్నాడు. ఆమె మరణించడంతో వారి కుమారుడు సానీ వెంకటేష్ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. అప్పటినుంచి కేసు దర్యాప్తు జరుగుతుంది కేసు దర్యాప్తుల భాగంగా గుంటూరు ఎస్పీ ఆరిఫ్ ఆఫీస్ ఆదేశాల మేరకు సౌత్ సబ్ డివిజనల్ ఆఫీసర్ ఎండి మహబూబ్ బాషా పర్యవేక్షణలో పత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంవి సుబ్బారావు ప్రత్తిపాడు ఎస్ఐ రవీంద్ర, టీంగా ఏర్పడి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, బనగానపల్లె మార్కాపురం, నరసరావుపేట తదితర ప్రాం తాలకు గాలింపుగా చేపట్టి దర్యాప్తు చేసి ముద్దా యికి సంబంధించిన మధ్యవర్తుల సమక్షంలో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.భార్యని ఎందుకు చంపాల్సిందే వచ్చింది అని ముద్దాయిని ఆరా తీయగా అనుమానంతో హత్య చేసినట్లు చెప్పాడని సిఐ సుబ్బారావు తెలిపారు ఈ కేసు దర్యాప్తునకు సహకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రత్తిపాడు ఎం వి సుబ్బారావు, ప్రత్తిపాడు సర్కిల్ టీవీ వెంకటకృష్ణ, కాకుమాను పోలీస్ స్టేషన్ సంబంధించి ఎన్ పూర్ణచంద్రరావుకు డి.ఎస్.పి అభినందనలు తెలిపారు.

మాజీ రౌడీ షీటర్ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక పిడబ్ల్యుడి కాలనీ సమీపంలోని శుద్ధ గుంతల ప్రాంతంలో నివాసం ఉం టున్న మాడి రౌడీషీటర్ దేగల నాగేశ్వరరావు (50) అనుమానాస్పద స్థితిలో మృతి చెం దాడు. ఆదివారం రాత్రి రైల్వే ట్రాక్ పక్కకు బహిర్భూమికి వెళ్లిన అతన్ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చం పారని భార్య అనుమానం వ్యక్తం చేసింది. నాగేశ్వరరావుకు కొంతమంది శత్రువులు ఉన్నారని వారే చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి మండలం కేసనపల్లిలోని చిన్న బ్రిడ్జి రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు సోమ వారం గుర్తించారు. మృతుడి వయసు 45 సంవత్సరాలు ఉంటుంది. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 41,735
మిర్చి ఎగుమతి	: 39,273
మిర్చి నిల్వ	: 14,234

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 23,800
నెం.5	10,000 - 20,500
273	12,500 - 12,500
341	11,500 - 23,000
4884	16,000 - 17,500
సూపర్ 10	19,000 - 22,500
నాన్ ఏసి	
తేజ	9,000 - 24,800
బడిగి	12,500 - 26,000
దేవనూరు డీలక్స్	14,500 - 20,000
తాలుకాయలు	5,000 - 14,000
ఏసి	
334	16,000 - 23,500
నెం.5	10,000 - 10,000
341	13,000 - 23,500
తేజ	10,000 - 24,500
బడిగి	18,200 - 26,000
తాలుకాయలు	7,000 -13,500

దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, పిట్టలవానిపాలెం మండలం, అలకాపురం గ్రామానికి చెందిన వేగిరాజు కుమారస్వామి తండ్రి సుబ్బరాజు. నాకు చెందిన దస్తావేజులు 1846/2010 నెంబర్ గల దస్తావేజులు పోయినవి. అచ్చంపేట నుండి సత్తెనపల్లి వెళ్లే బస్సులో దస్తావేజులు పోయినవి. ఈ దస్తావేజులు సంబంధించి మొహరం రిజిష్టర్ కార్యాలయం రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్ నందు కాబడినవి. కావున దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రిందినున్న అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
వేగిరాజు కుమారస్వామి,
తండ్రి సుబ్బరాజు,
ఫోన్ : 8179740888

టెన్త్‌క్లాస్ టి.సి. పోయినది

గుంటూరుజిల్లా, పెదనందిపాడు మండలం, నాగులపాడు గ్రామ నివాసి తమనం శాంతారావు తండ్రి : సోమయ్యకు చెందిన 10వ తరగతి టి.సి. సీరియల్ నెం. 163355 (ఒరిజినల్ టి.సి.) నాగులపాడు నుండి పెదనందిపాడులో జిరాక్స్ తీయించుకోవడానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.
ఫోన్ నెం : 9121522072

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-1 ADDL. DISTRICT JUDGE AT VIZIANAGARAM

M.O.P.75/2020

Between :
Burle Gangu Naidu ...Petitioner
And
Kavuri Kishore & Others ...Respondents
R-1. Kavuri Kishore S/o. Sivayya, Driver of Borewell Lorry bearing No. AP25AC 1597, D.No.5-12-30/4, Devapuram, 4th Lane, Guntur Distric.

NOTICE

Please take notice that the above M.V.O.P stands posted to 20-07-2023 for notice to the 1st Respondent. You should appear in person or through an advocate at 10.30 A.M. before the Honourable 1 Additional District Judge Court at Vizianagaram without fail. If your fail to appear before the above Honourable Court on the said date, the above matter will be decided ex-parte against you.

K. SURYA TEJ
Advocate,
Vizianagaram

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. 39/2015

బిట్వీన్ :
కంతంనేని రామమోహన ప్రసాద్ ... వాది
S/o రాజేంద్రరావు, నారాయణగూడ, హైదరాబాద్.
అండ్
D7 : కుర్రా పద్మలత, D/o బలరామప్రసాద్, W/o కుర్రా శ్రీనివాసరావు, కేరాఫ్ కుర్రా సంతోషమ్మ, పెదవడ్లపూడి, తెనాలి రూరల్ మండలం, గుంటూరు జిల్లా ... 7వ ప్రతివాది

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులపై పై కోర్టులో కాంట్రాక్టును బట్టి వాది దావా దాఖలు చేయగా సదరు దావాలో 7వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది. 14-7-2023న వాయిదా అయివున్నది. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు సదరు 7వ ప్రతివాది పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

వల్లభనేని రామారావు, ఎం.కాం., ఎల్ఎల్‌బి.,
దామెర్ల శివనాగరాజు,
వాది తరపు అడ్వకేట్స్

ఒరిజినల్ దస్తావేజులు, పాస్‌బుక్‌లు పోయినవి

కొల్లా వెంకటేశ్వర్లు సన్నాఫ్ శ్రీరాములు డోర్ నెంబర్ 6-166, పెదనందిపాడు గ్రామం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా వాస్తవ్యులు, వీరికి చెందిన కాకుమాను మండలం కాకుమాను గ్రామ జిరాయితీలోని 531/2009 నెంబర్ గల ఒరిజినల్ దస్తావేజు మరియు పట్టాదారు నెంబర్ 1969 లోని, 45-4 సర్వే నంబర్ లో ఉన్న 2 ఎకరముల 10 సెంట్ల భూమికి సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు వాసు పుస్తకం, జిరాక్సు తీయించు నిమిత్తం ఇంటి వద్ద నుండి కాకుమాను గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్ కు బండిమీద వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి, ఆ తరువాత ఎంత వెతికినా కనపడలేదు, దొరికిన వారు ఈ నంబరుకు తెలియపరచగలరు, **ఫోన్ నెంబర్ 9052718142.**

దావా నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో, మంగళగిరి

ఓ.యస్.నెం. 213/2022

బిట్వీన్ :
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, తుళ్ళూరు బ్రాంచి ... వాది
మరియు
1) M/s కుమార్ టిఫెన్ సెంటర్, రిప్రజెంటెడ్ బై దామర్ల శివకుమార్
2) దామర్ల శివకుమార్, డోర్ నెం.1-294, పెదపరిమి గ్రామం, గుంటూరుజిల్లా ... ప్రతివాదులు

పై నెంబరు గల దావాలో ప్రతివాదులు అయిన మీపై వాది బ్యాంకువారు లోను బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇది ఇలావుండగా శ్రీ కోర్టువారు దావా సమన్లు అమలు నిమిత్తం ది. 26-7-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫున న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. అటుల కాని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 26-7-2023

ఇట్లు
గంగరాజు జగదీశ చంద్రబాబు,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు.
సెల్ : 9490450566

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE:GUNTUR

I.A.No:101/2022 in O.S No: 241 /2016

Between:
Bysani Vijaya Kumari .... Plaintiff
And
Sure Venkata Subba Rao & Others ..... Defendants

To,
R-4/Praposed Party: Vasa Thirupathaiah, S/o.Venkata Subbaiah, R/o. Lingapuram Village, Amaravathi Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం:101/2022లో ప్రఫోజ్డ్ 4వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు ది: 18-07-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 18-07-2023

వి.పాపారావు,
టి.త్రిపుర సుందరి,
పిటీషనరు/వాది తరపు న్యాయవాదులు,
5/1 బ్రాడీపేట, గుంటూరు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE::GUNTUR

O.S.NO: 1255 /2021

Between:
Ravipati Sudheer Kumar .....Plaintiff
AND
Pandiri Srinivasa Rao ...... Defendant
To,
Pandiri Srinivasa Rao, S/o.Venkateswarlu, R/o.House No:745,Gujjanagundla, SVN Colony Road, Beside Vardhan Residency, Guntur Town, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:21-07-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:21-07-2023

పి.రాజేంద్ర ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

BEFORE THE MOTOR VEHICLES ACCIDENTS CLAIMS TRIBUNAL :: GUNTUR
(BEFORE THE HON'BLE I ADDL. DISTRICT JUDGE :: GUNTUR

M.V.O.P. NO. 21/2023

Between
Velpuri Saloni & another ... Petitioners
And
Alla Rama Rao and others ..RespondentS

NOTICE TO THE RESPONDENT NO.2

To,
Setty Anil Kumar, S/o Venkateswarlu, hindu, age 42 years, R/o D.No. 26-32-1/C, 6th Lane, A.T. Agraharam, Guntur-522 003. Policy owner of the TATA Magic Auto No.AP 39 TY 1503

It is submitted that we have sent notices to the 2nd Respondent several times. He intentionally evaded to receive notices. Hence, the Hon'ble court ordered notice to the 2nd Respondent by way of paper publication in Prajasakthi Paper. The matter stands posted to 31-08-2023, you should present on that date by 10-30 A.M., failing which to turn to the Hon'ble court, you will be set exparte and the matter will be decided against you.

Date of Adjournment : 31-08-2023
Guntur,
Date: 7-7-2023

M.Nageswara Rao,
Advocate for Petitioners,
Cell : 91820 89500.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

'జగనన్నకు చెబుదాం'కు 192 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం(ప్రజా ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు 192 దరఖాస్తులను అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు ప్రజల నుండి అర్జీలను స్వీక రించారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిస్తూ తక్ష ణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులకు గుంటూరు వాసి జె.ఉమాశంకర్ ఉచిత భోజన వసతి కల్పించారు.

మూడేళ్లుగా రెవిన్యూ అధికారులు పట్టించుకోవట్లేదు

కొనుగోలు చేసిన పొలం విష యంలో వివాదాల నేపథ్యంలో కోర్టు స్టే తెచ్చుకుని, స్వయంగా కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన 28 సెంట్ల పొలాన్ని రెవిన్యూ అధికారులు తన పేరిట ఆన్‌లైన్ చేయడం లేదని ముప్పాళ్ళ మండలం నార్నెపాడుకు చెందిన మోపర్తి మాణిక్యరావు ఫిర్యాదు చేశారు. మూడేళ్లుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, మూడేళ్లలో ముగ్గురు తహశీల్దార్లు మారినా తమ సమస్యను ఎవరు పట్టించు కోలేదని తెలిపారు.

ఐదెకరాల్లో రెండు ఆన్‌లైన్‌లో లేవు

తనకున్న ఐదు ఎకరాల పొలంలో వెబ్ ల్యాండ్ లో ఏర్పడ్డ సాంకేతిక కారణాలు నేపథ్యంలో రెండు ఎకరాలు తొలగిపోవడంతో మూడు నెలలుగా రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నా ఒకరు పట్టించుకోవడంలేదని మాచర్ల మండలం కొప్పునూరుకి చెందిన గుండు రామ్ నాయక్ ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పొలం పనులు ప్రారంభమైన నేప థ్యంలో బ్యాంకులో రుణం పొందాలంటే భూమి ఆన్‌లైన్ లో ఉండాలని బ్యాంక్ అధికారులు చెబుతున్నారని, రెండెకరాల పొలాన్ని వెబ్ ల్యాండ్‌లో నమోదయ్యేలా చూడాలని కోరారు.

తొమ్మిదేళ్లుగా ఒక్కరూ కనికరించలేదు

మానసిక, శారీరక వికలాంగుడైన తన కుమారుడికి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ తొమ్మిదేళ్లుగా అధి కారుల చుట్టూ తిరిగినా ఏఒక్కరూ కనికరించలేదని పెద కూరపాడు మండలం లగడపాడుకి చెందిన రైతు కూలీలు లక్ష్మీనారాయణ, సత్యవతి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలి ముద్రలు పడడం లేదని, రకరకాల కారణాలతో కాల యాపన చేస్తున్నారే తప్ప, వంద శాతం వైకల్యం ఉన్న తమ కుమారుడికి పింఛను మంజూరు చేయడంలేదని చెప్పారు. కూలికి వెళితేనే పూట గడిచే పరిస్థితి అని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

పొలం బాట చూపండి

గుంటూరు-గుంతకల్లు రైల్వే లైన్ విస్తరణలో భాగంగా తమ పొలాలకు వెళ్లే డొంక రోడ్డును రైల్వే అధికారులు నిర్మాణంలో భాగంగా తొలగించారని తమకు ప్రత్యామ్నాయం చూపకపోవడంతో పొలాలకు వెళ్లేందుకు బాట లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ రైతులు ఫిర్యాదు చేశారు. డొంక లేకపోవడంతో సుమారు 1000 ఎకరాల వరకు బీడు పడే ప్రమాదం ఉందని తమకు ప్రత్యామ్నాయా మార్గం చూపాలని అనేక మార్లు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని, దీనిపై రైల్వే అధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

ట్రూ అప్, సర్, కస్టమర్ ఛార్జీలను ఉపసంహరించండి

- ముగిసిన రిలే నిరాహార దీక్షలు
- విద్యుత్ ఉద్యమంతో బుద్ధిచెబుతాం సిపిఎం నాయకులు

మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలను తక్ష ణమే ఉపసంహరించుకోకపోతే అన్ని ప్రజా సంఘాలను వామపక్షాలను కలిసొచ్చే రాజకీయ పార్టీలతో విద్యుత్ ఉద్యమంతో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దె దింపు తామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ హెచ్చరించారు. స్థానిక గాంధీ పార్క్ వద్ద పౌర హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ముగి శాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద నుండి పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీలో అన్ని ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్ అధ్యక్షత వహించారు. గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ 2014 నుండి సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. టిడిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో ప్రజలను దోచు కుంటుందని 'బాదుడే బాదుడు' అంటూ అపహాస్యం చేసిన జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గ మన్నారు. విద్యుత్ ఛార్జీలు సర్ చార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ చార్జీల పేరిట 11 సార్లు విద్యుత్ ఛార్జిలు పెంచిన చరిత్ర వైసి పికి దక్కు తుందని దుయ్యబట్టారు. అనంతరం రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు,మహిళ నాయకురాలు విమల, నాయకులు ఎస్.ఆంజనేయ నాయక్, ఎం. సిపిఐయు జిల్లా కార్యదర్శి రెడ్ భాష,బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోదా జాన్ పాల్, ఎస్.సి ఎస్టీ, ముస్లిం మైనారిటీ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు పి.పూర్ణచంద్రరావు ప్రసంగిస్తూ ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే బషీరాబాద్ తర హాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడానికి చేస్తున్న ప్రయత్నాలు కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ సానుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లతో పాటు గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అదాని సంస్థకే అప్పచెప్పారని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుండి బయటపడడానికి అత్యు త్సాహంతో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఒప్పుకున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాలు వేసే పరిస్థితి ఏర్పడుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జిలను తక్షణమే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని చూడకముందే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ప్రజలు చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.వేంకటేశ్వర రాజు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ, నాయ కులు కోండ్రు ఆంజనేయులు మేడం ఆంజనేయులు,షేక్ మస్తాన్ వలి, రామకృష్ణ, షేక్ సుభాని, ఖాసీం, మహిళ నాయకులు శివకుమారి, నాగమ్మ భాయ్,ఫాతిమా పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ కార్మి కులందరికి పథకాలు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రం అందజేసేందుకు సోమవారం ప్రదర్శనగా వెళుతున్న కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి లేరని, ప్రదర్శ నకు అనుమతి లేదని పట్టణ సిఐ యు.శోభన్‌బాబు అడ్డుకున్నారు. మంత్రి కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చేందుకు ఐదుగురిని మాత్రమే వారు అనుమతిచ్చారు. ప్రసాద రావు ఆధ్వర్యంలో మంత్రి కార్యా లయంలో వినతిపత్రం అంద జేశారు. అనంతరం పట్టణ సిఐ శోభన్ బాబు కూడా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పదిహేనేళ్ల పాటు భవన

మంత్రి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిర్మాణ కార్మికుల పోరాటాల ఫలితంగా 1996 అప్పటి కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకొచ్చిందని, .2009లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఈ చట్టాన్ని అమలు చేశారని గుర్తుచేశారు. కార్మికులు సహజ మరణం పొందితే రూ.80 వేలు, ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.5 లక్షల 20 వేలు అందజేసే వారని, ప్రసూతి సహాయం, పెళ్లి కానుక, పిల్లలకు ఉపకార వేతనాలు అందచేసే వారిని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ నిధులను దారి మళ్లించి, సంక్షేమ పథకాలు రద్దు చేస్తూ జీవో నెం1214 తీసుకొచ్చి నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శిం చారు. ఈ జీవోను రద్దు చేసి సంక్షేమ పథకాలు అందజేయా లని ప్రసాదరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ సైదా, సాల్మన్ రాజు పాల్గొన్నారు.

డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

24న రాష్ట్ర స్థాయి రంగస్థల పద్య పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

మహకవి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా జాషువా సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో జీవన జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటల నుండి స్థానిక జాషువా కళా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి రంగ స్థల పద్య పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు మందా వెంకటావు తెలిపారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు వెంకట్రావు తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి వర్షపునీరు

ప్రజాశక్తి-అచ్చంపేట

మండలంలో అర్ధరాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాం తాలన్నీ జలమయమయ్యాయి. అచ్చంపేట మాదిపాడు రోడ్డులో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వర్షపు నీరు భారీగా చేరింది. ప్రధాన రహదారిపై వర్షపు నీరు పోయేందుకు మార్గం లేక నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొందరు ఆక్రమణదారులు మాదిపాడు రోడ్డులోని రహదారి వెంబడి ఉన్న కందకాలను పూడ్చి వేసి వాటిపై రేకుల షెడ్లు నిర్మించుకున్నారు. దీంతో వర్షపు నీరు పోయే మార్గం లేక రోడ్డుపైనే నిలిచి పోయింది. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం లేదని సమీప గృహాల వారు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై మీరు నిలిచిన నీటిని తరలించే విషయమై ఆర్ అండ్ బి, పంచాయతి అధికారులు సోమవారం సాయంత్రం వరకూ పట్టించుకోలేదు.

విద్యార్థులకు రూ.50వేల పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడిన మాచర్ల పట్టణానికి చెందిన గుండా మణికుమార్, రేష్మసింధు దంపతులు రూ.50 వేల విలువైన పుస్తకాలను పట్టణం శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో పేద విద్యార్థులకు పంపారు. గుండా మణికుమార్ తల్లిదండ్రులు గుండా లింగయ్య, ధనలక్ష్మి సోమవారం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండా లింగయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థానంలో ఉండి తల్లిదండ్రులకు తాము చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే పదిమందికి సాయపడేలా ఉండాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ మణికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వై.రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి పాల్గొన్నారు.

ముంపు సమస్యను పరిష్కరిస్తాం

- ఎపి రైతు సంఘం నాయకులకు తహశీల్దార్ హామీ
- మంచికలపూడిలో ముంపునకు గురైన పొలాలను పరిశీలించిన అధికారులు
- ప్రజాశక్తి వార్తకు స్పందన

మంచికలపూడిలో ముంపు పొలాలను పరిశీలిస్తున్న జల వనరుల శాఖ ఎఇ వనిత

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల పరిధిలోని మంచికలపూడిలో ముంపునకు గురైన పొలాలను సోమవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. దీనిపై ఎపి రైతు సంఘం ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అధికారులు హుటాహుటిన పొలాల వద్దకు వెళ్లి ముంపునకు గురైన పొలాలను చూశారు. అక్కడే రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే తామంతా ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చామని, అక్కడకు రావాలని ఎపి రైతు సంఘం నాయకులు అధికారులను కోరడంతో అధికారులు దుగ్గిరాల తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ తహశీల్దార్ కె.మల్లేశ్వరి, ఇరిగేషన్ ఎఇఈ వనితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కోరారు. రైల్వే అధికారులతో చర్చించి నీరుపోయే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ముంపు సమస్యల ఒక్కరిద్దరిది కాదని, వందల మంది రైతులదని అన్నారు. గతంలో మగ్గిన కాలువ ఉండేదని, దీనిద్వారా మురుగునీరు డిఆర్‌బిసి డ్రెయిన్లోకి వెళ్లిపోయేదని తెలిపారు. ప్రస్తుతం రైల్వే అధికారులు మూసివేయడంతో నీరు బయటక వెళ్లే మార్గం లేకుండా పోయిందని, దీన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని జొన్నా శివశంకర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మగ్గిన కాలువ ద్వారా మురుగునీరు దిగువకు వెళ్లేందుకు హక్కు కల్పించారని పేర్కొన్నారు. వాటికి సంబంధించి 1936 నాటి పొలాల డాక్యుమెంట్లను అధికారులకు సమర్పించారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకుని నీరు బయటకు వెళ్లేలా చూడాలని అన్నారు. దీనికి స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ రైల్వే స్థలంలో ఉందని, ప్రత్యామ్నాయం చర్చించి పరిష్కరిస్తామని రైతు సంఘం నాయకులకు తెలిపారు. ఇరిగేషన్ అధికారి వనిత మాట్లాడుతూ డ్రెయిన్ విభాగం అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ సమస్యపై సోమవారం ప్రజాశక్తి ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన సంగతి తెలిసిందే. తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో ఎన్.యోగేశ్వరరావు, ఎం.నాగ మల్లేశ్వ రరావు, కొండూరు కోటయ్య, అద్దంకి పాములు ఉన్నారు. కార్యక్రమంలో రైతులు గాలం శ్రీమన్నారాయణ, తొలి చూరు హరికృష్ణ, ఆరాధ్యుల రామస్వామి, ఆళ్ల బుజ్జి, నద శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుగ్గిరాల తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

జిల్లా ఖజానా అధికారికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలి

జిల్లా ఖజానా అధికారికి యుటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

బదిలీలు, ప్రమోషన్లలో కొత్త స్థానాలు పొందిన వేలాది మంది ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లింపునకు తక్షణమే చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ కోరారు. ఈమేరకు యుటిఎఫ్ నాయకులు సోమవారం జిల్లా ఖజానా అధికారి బి.రాజగోపాల్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు జీతాలు నిలిచిపోయాయని, ఇఎంఐలు చెల్లించే పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తక్షణమే పొజిషన్ ఐడి కార్డు ఇచ్చి, క్యాడర్ స్ట్రెంగ్త్ అప్‌గ్రేడ్ చేసి, జిల్లాలోని అన్ని సబ్ ట్రెజరీ అధికారులు చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఖజానా అధికారి మాట్లాడుతూ జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఆదినారాయణ, ఎం.డి.షకీలాబేగం, జి.వెంకటే శ్వరరావు, ఎం.గోవిందయ్య, కె.రంగారావు, కె.ప్రభుజీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

క్రికెటర్ అంబటి రాయుడు

గీతాంజలి స్కూల్లో అంబటి రాయుడు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని భారత క్రికెటర్ అంబటి రాయుడు అన్నారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్ ఇన్వెస్టర్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబటి రాయుడు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్ తరాలకి బాటలు వేస్తారని, తోటి ప్రజలకు సేవనందించడం కనీస బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో గీతాంజలి ప్రిన్సిపల్ రమాదేవి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాఫీ విత్ అంబటి రాయుడు

ఎటువంటి తారతమ్యం లేకుండా ప్రజలకు సేవలం దించే సంస్థ రోటరీ అని భారత క్రికెటర్ అంబటి రాయుడు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ప్రాతురు క్రాస్ వద్ద శ్రీ ఫార్చున్ గ్రాండ్‌లో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు కిరణ్ పరుచూరి,కార్యదర్శి చంద్ర ఓబులారెడ్డి, కోశాధికారి గోపు నాగ రాజేష్ ఆధ్వర్యంలో కాఫీ విత్ అంబటి రాయుడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ద్వారా సేవలు అందజేస్తానని అంబటి రాయుడు హరరరీ సభ్యులుగా చేరారు. ఈ సందర్భంగా పలువులు అంబటి రాయుడిని అభినంది ంచారు.

ఆందోళనాకారులను లాగివేస్తున్న పోలీసులు

దీక్షలకు మద్దతుగా రాస్తారోకో

గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ :గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని కోరుతూ గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదురు 12 రోజులు పైగా చేస్తున్న రైతుల నిరాహార దీక్షలకు మద్దతుగా సోమవారం పెదనందిపాడు లో గుంటూరు పర్చూరు పాత మద్రాస్ రోడ్డుపై రైతులు రాస్తారోకో నిర్వహించారు గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని 50 గ్రామాలకు తాగునీరు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని నినాదాలు చేశారు గుంటూరు చిలకలూరిపేట పర్చూరు బాపట్ల వైపు నుంచి వచ్చే బస్సులు పలు వాహనాలు ఆగిపోవడంతో పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ గుంటూరు రూరల్ ఎస్పై అశోక్ ఏఎస్ఐ శ్రీనివాసరావు అదనపు మహిళా సిబ్బందితో రాస్తారోకో చేస్తున్న ఆందోళనాకారులను పోలీసులు లాగివేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రయాణీకుల సమస్యను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఆందోళనాకారులకు తెలియజేయడంతో రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గుంటూరు ఛానల్ సాధించేవరకూ పోరాటం ఆగదని తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వులపై అర్చక సమాఖ్య హర్షం

ప్రజాశక్తి - తెనాలి:దేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయంపై అర్చక సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చక సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.అనంతాచార్యులు మాట్లాడుతూ రూ.5లక్షల లోపు ఆదాయం కలిగిన ఆలయాల నిర్వహణ బాధ్యత వంశ పారంపర్య దర్మకర్తలకు, ఆలయ అర్చకులకు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులకు అప్పగిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై హర్షం వ్యక్తంచేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారులను నియమించ బోమని గజెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. సమావేశంలో బాపట్ల జిల్లా అర్చకసమాఖ్య ఎం.శ్రీనివాసమూర్తి, జిల్లా సమాఖ్య ప్రతినిధి టి.రఘు, వి.మాధవకుమార్, జె.గురునాథప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో రైతులకు అరకొరగా సేవలు

కేంద్రాలను సందర్శించిన రైతు సంఘం నాయకులు - అధికారులకు వినతులు

తాళం వేసిన ఆర్‌బికెను పరిశీలిస్తున్న అజయ్ తదితరులు

ప్రజాశక్తి - తాడికొండ

అరకొరగా రైతు భరోసా కేంద్రాలు నడుస్తున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని రైతు భరోసా కేంద్రాలను రైతు సంఘం బృందం సందర్శించి, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించిన విత్తనాల నుండి పంటల కొనుగోలు వరకు మొత్తం రైతు భరోసా కేంద్రాల ద్వారానే రైతులుకు అందిస్తామని ఆర్‌బికెలు ప్రారంబించి నాలుగేళ్లు అయ్యిందని, నేటికి ఆర్‌బికెలు పూర్తి స్థాయిలో కొనసాగడం లేదన్నారు. తాడికొండ ఆర్‌బికె-2లో విద్యుత్ కొరతతో వారంలో మూడు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఆర్‌బికెలు పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఆర్‌బికెల వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళనలో సాగు రైతులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

పలు ఆర్‌బికెల్లో వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్, మంగళగిరి రూరల్, తాడేపల్లి

ఎంటిఎంసి పరిధి లోని వివిధ గ్రామాలలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు కుంచనపల్లి, ప్రాతూరు, చిర్రావూరు, కొలనుకొండ కాజ, రైతు భరోసా కేంద్రాలలో, వినతి పత్రాలను ఎపిరైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, అమ్మిశెట్టి రంగారావు, డోకిపర్తి రాజేంద్ర బాబు, బొప్పన గోపాలరావు, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, అమ్మిశెట్టి రామారావు, సాంబశివరావు, శివయ్య అందజేశారు. కాజ ఆర్‌బికెలో రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మా ప్రసాద్ రెడ్డి, ఆళ్ల సాంబి రెడ్డి, అప్పికట్ల ప్రకాషరావు, కే సంగీతరావు, నరసింహారావు, శివయ్య, పాలేటి అప్పారావు వినతి పత్రం అందజేశారు. ఉండవల్లి, పెనుమాక ఆర్‌బికెల్లో రైతు సంఘం నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఎస్‌కె పీరూసాహెబ్, బక్కిరెడ్డి, వీరాస్వామి తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగించారు. వ్యవసాయ సీజన్ మొదలవుతున్న తరుణంలో అన్ని రకాల విత్తనాలు, ఆకుకూరల విత్తనాలు, ఎరువులు పురుగుమందులను ఆర్‌బికెల ద్వారా సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా తాడేపల్లి మండలంలో కుంచనపల్లి, ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు తదితర గ్రామాల రైతుల పంట పొలాలకు నిరందించే ఆంధ్ర రత్న పంపే స్కీం కాలువ నేడు మురుగునీరుతో నిండి పోయిందన్నారు. తక్షణమే పొలాల మధ్యలో ఉన్న డ్రైనేజీ బోర్డు మురుగు కాలువను రివిట్మెంట్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. చిర్రావూరులో పశువైద్యశాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. చిర్రావూరు గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన పశు వైద్యశాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. పెనుమాక మెయిన్ రోడ్డులో పొలాలు ముంపునకు గురవుతున్నాయని సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరారు.

కుంచనపల్లి ఆర్‌బికెలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు



ఉండవల్లి ఆర్‌బికెలో వినతి

కాజ ఆర్‌బికెలో వినతి

నిర్దిష్ట కాల పరిమితిలోగా అభివృద్ధి పనులు పూర్తి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పనులను నిర్ధిష్ట కాల పరిమితి లోపే పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా అధికారులు,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రెవెన్యూ స్థలాల గుర్తింపు అంశాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, అన్ని ప్రభుత్వ విభాగ శాఖల్లో ఎంపిక చేసిన పనులు, వాటికి సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని సత్వరం పూర్తి చేసే విషయంపై సమీక్షలో జిల్లా కలెక్టర్ చర్చించారు. జగనన్నకు చెబుదాం (స్పందన) వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లేకుండా చూడాలని, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని, ఆన్లైన్ లో సమస్యలను చూపకుండా చూడాలన్నారు. రీ ఓపెన్ అయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు స్టూడెంట్ ఇన్ఫో లో ఎన్ రోల్ అయ్యేలా అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. జగనన్న విద్యా కానుక పథకం కిట్లు పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని, లేని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్స్ ప్రోగ్రామ్, గృహ నిర్మాణ శాఖ పథకం పనులు, ఉపాధి పనులు,ఎస్సీ,ఎస్టీ సామజిక వర్గాల్లో నిరుపేదలకు ఉపాధి అవకాశాలు మొదలైన అంశాల గురించి సమీక్షించారు.

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఒలు

మంత్రి రజినికి వసూళ్లపైనే శ్రద్ధ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి వసూళ్లపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలపై లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీమంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సోమవారం పట్టణంలోని మురుగు నీటి శుద్ధి కేంద్రం, పసుపర్రు వంతెన వద్ద పుల్లారావు సెల్ఫీ తీసుకుని మంత్రికి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ మంత్రి రజిని అసమర్థత, చేతకానితనం, అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం, ఓట్లేసిన ప్రజలకు కనబడకుండా పోవడం, ప్రజలకు న్యాయం చేద్దామనే ఉద్దేశం లేకపోవడంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని విమర్శించారు.

నేడు కాంగ్రెస్ మహాసత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-దాచేపల్లి

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అస్తవ్యస్త విధానాలను నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 12న విజయవాడ ధర్నా చౌక్ లో మహా సత్యా గ్రహ దీక్ష జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి కలలపాడు జానీ అన్నారు. దాచేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు నాయకత్వంలో జరిగే మహా సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నియోజకవర్గంలోని భూ సమస్యలు, ప్రజల ఇబ్బందులు, ప్రభుత్వ విధానాలపై మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటనాయక్ సోమవారం తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో నియోజకవర్గంలోని భూ సమస్యలు, ప్రజల ఇబ్బందులు, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి నియోజవర్గం లోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న బాధితులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

చర్చి ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం లచ్చంబావి గ్రామంలోని చర్చి ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.5,00,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లు స్వామి, ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, సర్పంచ్ కృష్ణయ్య, పార్టీ నాయకులు జింకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నందిరాజుపాలెంలో కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తోటకూర సైదులు కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.సైదులు భార్య తోటకూర బాజీకి రూ.5,000 ఆర్థిక సహాయం చేశారు. టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కె మస్తాన్ షరీఫ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రతి కార్యకర్త కుటుంబం తలుపుతడతామని చెప్పారు.

నర్సరీ యజమానులకు నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - వినుకొండ

నర్సరీ యజమానులు నర్సరీ చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉద్యాన శాఖాధికారి షేక్ నబి రసూల్ అన్నారు. వినుకొండ మండలంలోని చీకటీగల పాలెం, శివాపురం పరిధిలోని షెడ్ నెట్ నర్సరీలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ నిర్వా హకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ యజమానులు విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ యొక్క లేబుల్ ని గమనించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదు లను భద్రపరచుకుని నర్సరీ రిజిస్టర్ లలో నమోదు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్సు లేని ప్రతి ఒక్కరు లైసెన్స్ కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తగా షేడ్ నెట్ నర్సరీలు వేసిన వారు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాల్సిందిగా సూచించారు. రైతులకు నాసిరకం నారును అందించినా, అధిక ధరలకు విక్రయించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా మిరప నారును విక్రయించే నర్సరీలపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేని నర్సరీలకు,రిజిస్టర్లు లేని నర్సరీలకు నోటీ సులు అందజేశారు.

షెడ్ నెట్ నర్సరీలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి షేక్ నబి రసూల్



ఇంటిముంగిటకే ధ్రువపత్రాలు

ప్రజాశక్తి - రెంటచింతల

జగనన్న సురక్షతో వివిధ రకాల పత్రాలు కోసం కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఇంటి ముంగిటకే అధికారులు వచ్చి పంపిణీ చేస్తున్నారని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని మంచికల్లులో నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రా లతో సహా మొత్తం 71 మందికి వివిధ సర్టిఫికెట్లను అంద జేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మాచర్ల అచ్చమ్మ తహశీల్దార్ కె.పుల్లారావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రారెడ్డి ఈవోపీఆర్డి రామచంద్రరావు పమ్మి సీతారామరెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ కానుక అందజేత

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లిలోని షేక్ అబ్దుల్ నబీ, మహబి ల కుమార్తె మస్తాన్ బీకి కళ్యాణ కానుకను చింతలపూడి బ్రదర్స్ సోమవారం అందజేశారు. ఈ కానుక కింద బంగారు ఉంగరం, పట్టుచీర, సారెను మస్తాన్ బీకి ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆడబిడ్డలకు అండగా కళ్యాణ కానుక మొదలు పెట్టిన ఆనతి కాలంలోనే విశేష స్పందన వస్తోందని చెప్పారు. గర్భిణుల కోసం 'అమ్మ కోసం' కార్యక్రమం జులై 1వ తేదీన ప్రారంభించినట్లు చెప్పారు.

తిమ్మాపురంలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు మండల స్థాయి అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది హాజరై కార్యక్రమం ఉద్దేశం గురించి వివరించారు. అనంతరం వివిధ రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను అందజేశారు

సమస్యల పరిష్కారానికి పోలీసుల కృషి

'జగన్నన్నకు చెబుదాం'లో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయన్నారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు. ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కె.వి మహేష్, పల్లపు రాజు , బి. ఆదినారాయణ , యు.రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన సోము సాంబశివరావు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి, ఇతర అధికారులు,అన్నదాన కార్యక్రమం ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ భోజనాలు వడ్డించారు.

తన పొలం పక్కన ఉన్న పొలం యజమానికి మధ్య వివాదాలు ఉన్నందున సదరు వ్యక్తి తన పొలానికి నీళ్ల రాకుండా పంట నష్టం కలిగించగా ఇదేమిటి అని అడిగినందుకు తిట్టి కొట్టినట్లు తనకు న్యాయం చేయమని క్రోసూరు మండలంకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు.

పిడుగురాళ్ల పట్టణానికి చెందిన వ్యక్తి కాంట్రాక్టు వర్కులు చేస్తూ జీవిస్తున్నట్లు, రెంటచింతల గ్రామంలో ఎస్ బి ఐ బ్యాంకు వారు 11 సెంట్లు స్థలాన్ని వేలం వేయగా దానిని వేలంలో ఆ స్థలం కొనుక్కొని ఆ స్థలానికి ప్రహరీ గోడను నిర్మించగా రెంటచింతల గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు దౌర్జన్యంగా ప్రహరీ గోడను పడవేసి ఈ స్థలం మాది అని బెదిరించినట్లు , తనకు న్యాయం కోరాడు.

నరసరావుపేట పట్టణానికి చెందిన ఫిర్యాది మెగా కన్వెన్షన్ లో సైట్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు సదరు మెగా కన్వెన్షన్ స్థలమునకు ముందు బైక్ లను అడ్డంపెట్టి ఇబ్బంది పెడుతూ అక్కడే మందు తాగుతూ న్యూసెన్స్ చేస్తున్నారని, వారిని కంట్రోల్ చేయాలని విజ్ఞప్తి చేశారు

అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలి

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జెసి రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్పందన కార్యక్రమంలో అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, అవి తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (స్పందన) కార్యక్రమంలో జేసీ రాజకుమారి, డిఆర్ఓ కే.చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి , డిప్యూటీ కలెక్టర్ లలిత జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 157 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ శాఖల వారీగా రీఓపెన్ అయిన అర్జీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షిస్తూ వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్.ఎల్.ఏలోకి వెళ్లకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ కోర్టు కేసులపై సమీక్షిస్తూ గౌరవ కోర్టులు జారీ చేసిన ఉత్తర్వులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. సకాలంలో కౌంటర్లు దాఖలుపరచి కేసులు కంటెప్ట్ వరకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు గైకొనాలన్నారు. కంటెమ్ట్ కేసులు వస్తే అందుకు సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా పంచాయితీ అధికారి కేశవ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, డిఈఓ శైలజ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి స్పందనకు 37 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి విభాగాదిపతులకు స్పష్టం చేశారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమీషనర్ పెద్ది రోజా సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా 37 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజనీరింగ్ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 1, రెవెన్యూ విభాగం 4 , ఉపా సెల్ విభాగం కి సంబధించి 3, పరిపాలన విభాగానికి సంబందించి 2, అకౌంట్స్ విభాగం సంబంధించి 1 ఫిర్యాదు ఉన్నాయి. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీని వాసరావు, టి.వెంకట కష్ణయ్య, రవీంధ్ర, ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్

సదరం సర్టిఫికెట్ ఇప్పించండి సారూ..

శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లేని తన కుమార్తెకు సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని దుర్గి గ్రామానికి చెందిన రాయపాటి రాజారావు సోమవారం స్పందనలో అర్జీ అందచేశాడు. చిన్న వయస్సు నుండి తన కుమార్తె రాయపాటి శృతి శారీరకంగా, మానసికంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుందన్నారు. దగ్గరలోని మానసిక జబ్బులు చూసే డాక్టర్‌ను కలిశామని, ఆయన పరీక్షలు నిర్వహించి, మానసిక ఎదుగుదల తక్కువగా ఉందని రిపోర్ట్ ఇచ్చారన్నారు. ప్రభుత్వం నుండి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోమని డాక్టర్ సూచన మేరకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం వెరిఫికేషన్‌కు హాజరయ్యామన్నారు. డాక్టర్ పరీక్షలు నిర్వహించి, మా పాపకు సదరం సర్టిఫికెట్ వస్తుందని, గ్రామ సచివాలయంలో తీసుకోమని చెప్పారన్నారు. కొన్ని రోజుల తర్వాత సదరం సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయానికి వెళ్లి సర్టిఫికెట్ తీసుకొనగా, అందులో తన కుమార్తె ఈజబ్బు కిందకు రాదని రిపోర్ట్ ఇచ్చారన్నారు. కావున తనకు న్యాయం చేయాలని కోరారు.

తెనాలి స్పందనకు12 అర్జీలు

ప్రజాశక్తి-తెనాలి

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో మొత్తం 12 అర్జీలు దాఖలయ్యాయి. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ శాఖకు సంబందించి ఐదు, పోలీసు శాఖకు సంబందించి మూడు, విద్యుత్ సమస్య, ఇరిగేషన్ శాఖకు సంబందించి, జగనన్న విద్యాదీవెనపై, స్కూల్ ఫీజుకు సంబందించి ఒక్కో అర్జీ దాఖలైనట్లు సబ్ కలెక్టర్ తెలిపారు ఆయా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు అర్జీలు పంపుతున్నట్లు వెల్లడించారు. స్పందనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ

మణిపూర్ మారణహోమంపై నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

మణిపూర్ లో మారణ హోమం పై - క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ మణిపూర్ లో శాంతి ని నెలకొల్పాలని, 50 రోజులైనా మణిపూర్ సమస్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెదవి విప్పక పోవటం అత్యంత గర్హనీయం అని అన్నారు. మెయితీలు, కుకీల మధ్య చిచ్చు పెట్టింది బిజెపి ప్రభుత్వమే నని అన్నారు. వందలాది మంది అడవుల్లో నిలువ నీడ లేక తిరుగుతూ వున్నారని దోషులను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు ప్రాతూరి సహదేవ్, పిల్లి దయా రత్న కుమార్, ధున్నా నాగయ్య పాల్, బేతాళ సాల్మన్ రాజు, కూర్మ ప్రశాంత్ రాజు, నండూరి బాలస్వామి, కొరివి సుధాబాబు, గోనె లూథర్, కవల అబ్రహాం, కోట సత్యానందం పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు, 18వ డివిజన్‌లోని శ్రీనివాసరావు పేట, రామనామక్షేత్రం, అడపా బజార్‌లలో రూ.90 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యం.యల్.ఏ మద్దాలి గిరిధర్ సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సిసి రోడ్లు నిర్మిస్తున్న ప్రాంతాల్లో ఇప్పటికే డ్రైన్ల నిర్మాణం పూర్తి అయ్యిందన్నారు. నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల,మత మరియు పార్టీలక తీతంగా ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నామని, ప్రస్తుతం గుంటూరు నగరంతోపాటు, జిఎంసిలో విలీనం అయిన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. శ్రీనివాసరావు పేట శ్మశాన వాటికను రూ.5 కోట్లతో అభివద్ధి చేస్తున్నామన్నారు. కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ, గేదెల నాగరంగమణి రమేష్, కాండ్రకుంట గురవయ్య, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి తెలిపారు. సోమ వారం కలెక్టరేట్లోని విసి హాల్లో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలలో లక్ష్యాలలో వెనుకబడిన ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించడంలో భాగంగా, గర్భిణీలలో, స్కూల్ పిల్లలలో రక్తహీనతను సమీక్షించి, క్రమంగా వారిలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హాస్టల్స్ విద్యార్థుల్లో రక్తశాతాన్ని పెంచడానికి ఐఎఫ్ఏ మాత్రలు క్రమం తప్పకుండా ఇవ్వడంతో పాటు, పోషకాహారంపై శ్రద్ధ వహించాలన్నారు. స్కూలు, అంగన్‌వాడీ కేంద్రాలలో, ఐఎఫ్ఎస్ఈ టాబ్లెట్లను సరైన మోతాదులో మోతాదులో నిల్వ ఉంచాలన్నారు. వర్షాకాలంలో సంభవించే నీళ్ల విరోచనాలు నివారించ టానికి కాచి చల్లార్చిన నీళ్లు తాగటం, పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరిచి, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెర లు వాడుట, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచటం, టైర్లు, కూలర్లు, రోళ్లు పూల కుండీలులలో నిల్వ ఉన్న నీటిని తొలగించి, దోమలు పెరిగే వాతావరణాన్ని నివారించా లన్నారు. మలేరియా, డెంగీ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవ్వ తాతలకు డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా, కళ్ళజోళ్ళు పంపిణీ, చుక్కలాలను తీయించుట పూర్తి చేయాలన్నారు, కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, డిఇఒ పి.శైలజ, పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు ప్రజాసంఘాల వినతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వై.కిరణ్‌కుమార్‌ను సోమవారం పలు ప్రజా సంఘాల నాయకులు కలిసి వివిధ అంశాలపై చర్చించారు. చేయితిరిగిన వైద్యుడిగా, పరిపాలన అనుభవం కలిగిన కిరణ్‌కుమార్ హయంలో ఆస్పత్రికి మంచి పేరు వస్తుందని వారు ఈసందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచివస్తున్న ఎంతోమంది పేదలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్య పరికరాలను అందుబాటులోకి తేవాలని వారు కోరారు. ఆరోగ్యశ్రీ అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్, రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా ప్రభుదాస్, జి జి హెచ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దు ప్రేమ్ జ్యోతి బాబు, జి జి హెచ్ ఉద్యోగులు గాబ్రియేలు, సుశీల్ కుమార్ ,బహుజన మహాసభ నాయకులు గెరా బెంజిమెన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరు కుమార్, జాను తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర విభాగంలో ఉంటా : సూపరింటెండెంట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిత్యం అత్యవసర విభాగానికి (క్యాజువాల్టి) వివిధ రకాల బాధలతో రోగులు వస్తుంటారని వారికి వెంటనే వైద్య సేవలు అందించేందుకు వీలుగా రెండో చాంబర్‌ను ఏర్పాటు చేసుకొనున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం క్యాజువాల్టి ని ఆయన తనిఖీ చేశారు. ఆ తనిఖీలో బాధితులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రెండో చాంబర్ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు అయన చెప్పారు. క్యాజివాల్టిలో అందుబాటులో ఉండటం వల్ల అనేక సమస్యల పరిష్కారం అవుతుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాత్రి సమయంలో ఆకస్మికంగా పర్యటించినప్పుడు అక్కడ ఉండటానికి కూడా అవకాశం లేకపోవడం వల్ల చాంబర్‌ను ఉండేవిధంగా ప్లాన్ చేస్తున్నామన్నారు. కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్, ఏ ఆర్ యం సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సూరింటెండెంట్ డాక్టర్ డి ఎస్ ఎస్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌తో సమావేశం అయిన సమాఖ్య అధికారులు

బాలింతల వార్డు అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

భారతీయ పరిశ్రమల సమాఖ్య ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు సోమవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌ను కల్సి బాలింతల వార్డు అభివృద్ధి పై సమీక్ష చేశారు. సూపరింటెండెంట్ చాంబర్ లో సి ఐ ఐ ప్రజా ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ నిశాంత్ సాగర్, ప్రతినిధులు బి శ్రీనివాస్ సతీష్, చంద్ర పట్నాయక్ లు బాలింతల వార్డు అభివృద్ధి కోసం సమీక్షించారు. అనంతరం బాలింతల వార్డును వారు పరిశీలించారు. జూన్ 13 వ తేదీన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని బాలింత ల వార్డును షుమారు రూ.70 లక్షలతో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనితో ఒప్పందం కుదుర్చుకున్నారు. త్వరలోనే వార్డును ఖాళీ చేసి సిఐఐ కు అప్పగిస్తామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రి కి అవసరమైన పోర్టబుల్ ఆల్ట్రా సౌండ్ స్కాన్ పరికరాన్ని, కారడియో టోకో గ్రఫీ (సిటిజి) గర్భస్థ శిశువు గుండె మానిటరింగ్ చేసేందుకు కావలసిన నాలుగు మిషన్‌లను అందించాలని (ఒక్కో మిషన్ రూ.80వేలు) ప్రతినిధులను డాక్టర్ కిరణ్ కుమార్ కోరాగా అందుకు వారు అంగీకరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తులసి ధర్మచరణ్ తదితరులు

'వంగవీటి చైతన్య రధసారథులు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

వంగవీటి మోహనరంగా వ్యక్తిత్వం, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎవరు మర్చిపోరని, ప్రజల మనసుల్లో ఆయన ఎప్పుడు జీవించే ఉన్నారని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. వంగవీటి రాధా, రంగా జీవితాలలో జరిగిన పలు యధార్థ సంఘటనల గురించి ఆయన అనుచరుడు తుర్లపాటి సురేష్ రాసిన 'వంగవీటి చైతన్యరథ సారథులు' అనే పుస్తకాన్ని తులసీ ధర్మచరణ్, తెలగ అభ్యుదయ సంఘ సభ్యులతో కలిసి వేద సీడ్స్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ చరిత్రలో చిరస్మరణీయుడు వంగవీటి రంగా అని, ఆయన జీవితం మొత్తం పేదల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు.ఆయన అడుగుజాల్లో నడుస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా తామందరం ముందుకు సాగుతామని అన్నారు. పుస్తకాన్ని ప్రచురించిన తన్నీరు శివశంకర్‌ను అభినందించి, దుశ్శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బాలిశెట్టి విజయ్ కుమార్, ఊరుబండి శ్రీకాంత్, డేగల వెంకటేశ్వరరావు, తోట రంగారావు, గుడి సతీస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి, వేదికపై నాయకులు

నరసరావుపేట ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, వేదికపై నాయకులు

అంగన్‌వాడీల పోరు నినాదం

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలు వారి సమస్యల పరిష్కారానికి ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. నాలుగేళ్లుగా వినతులు, ఆందోళనలకు ప్రభుత్వం స్పందించకపోవటంతో 36 గంటల నిరవధిక ధర్నా చేపట్టారు. ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, ఆయాలు వందలాది మంది హాజరయ్యారు. వేతనాలు పెంచాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని నినాదాలతో కలెక్టరేట్ ధర్నాచౌక్ దద్దరిల్లింది. ఉక్కుపోతను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో ధర్నాలో కూర్చుని పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు రమాసుష్మ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడారు. హక్కులు ఎవరి బిక్ష కాదని, పోరాడి సాధించుకోవాలని అన్నారు. అంగన్‌వాడీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఐసిడిఎస్‌కు నిధులు కుదిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టు, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నివేదిక ప్రకారం అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని అన్నారు. అయితే కోర్టు తీర్పును కూడా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు చాలీ చాలని వేతనాలు ఇస్తూ, ప్రభుత్వ ఉద్యోగులని చెబుతూ సంక్షేమ పథకాలు ఏవీ అమలు చేయట్లేదన్నారు. మహిళల సంక్షేమం తమ ప్రభుత్వ ధ్యేయమని గొప్పగా చెబుతున్న ప్రభుత్వానికి అంగన్వాడీలు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీల సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి అంగన్‌వాడీలను చులకన చేసేలా వ్యవహరిస్తున్నారని, ఈ ధోరణిని సహించబోమని అన్నారు. ముద్దముట్టని విధంగా వంట చేస్తున్న అక్షయ పాత్రను ఎందుకు బాగా వంట చేయట్లేదో ప్రశ్నించకుండా వినయంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గుర్రాలతో తొక్కించిన ప్రభుత్వాలను సైతం ఇంటికి పంపిన చరిత్ర అంగన్‌వాడీలకు ఉందని గుర్తు చేశారు.

యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నేతాజి మాట్లాడుతూ చట్టబద్ధంగా, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని అంగన్వాడీలు కోరుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచటం ప్రభుత్వ బాధ్యతన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి సిఐటియు పూర్తి అండగా ఉంటుందన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి డి.దీప్తి మనోజ మాట్లాడుతూ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, ప్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలని, అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్లలకూ అమ్మఒడి, యూనిఫాం ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన రి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గుంటూరు ధర్నాలో సంఘీభావంగా మాట్లాడుతున్న పాశం రామారావు

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్, నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్ వంటి అన్ని రకాల ధరలూ ఆకాశాన్ని అంటాయన్నా అంగన్‌వాడీలకు వేతనాలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయన్నారు. రోజువారీ కూలీకి కూడా రూ.500లకుపైగా వస్తుందని, అంగన్‌వాడీలకు అందులో సగం కూడా రావట్లేదని అన్నారు. గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ సమాజంలో గురుతర బాధ్యత నిర్వహిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ చిన్నచూపు తగదన్నారు. అంగన్‌వాడీలకు ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరం అయితే ప్రత్యక్ష ఆందోళనలూ తమ పార్టీ చేపడుతుందని చెప్పారు. అనంతరం యూనియన్ నాయకులు సుకన్య, రమాదేవి, సరళ, ఎవిఎన్.కుమారి, టి.రాధ మాట్లాడారు. ధర్నాకు ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.మస్తాన్‌వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.కళాధర్, అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, ఎపిటిఎఫ్ నాయకులు నరసింహారావు తదితరులు సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు, కె.శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్‌కె.హుస్సేన్‌వలి, దుర్గారావు, భాగ్యరాజు, మస్తాన్‌వలి, గాంధీ రామ్మోహనరావు పాల్గొన్నారు.

నరసరావుపేటలో దుకాణాల ఎదుట కూర్చున్న అంగన్వాడీలు

గుంటూరులో డివైడర్‌పైన అంగన్వాడీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద సోమవారం చేపట్టిన 36 గంటల నిరసనకు అంగన్వా డీలు అధిక సంఖ్య లో హాజర వగా ధర్నా చౌక్‌తో పాటు పరిసరాలూ అంగన్వాడీలతో కిక్కిరిశాయి. తమ డిమాండ్లపై పెద్దపెట్టున నినాదాలు చేశారు. వారి సమస్యలకు అద్దం పట్టేలా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, కళాకారులు నాగమ్మ భాయ్, కె.నాగేశ్వరరావు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. నిరసనకు వివిధ సంఘాలు, నాయకులు మద్దతు ప్రకటించగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన, కలెక్టర్ వితిపత్రం ఇస్తామని యూనియన్ నాయకులు ప్రకటించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ మహాధర్నా నిర్వీర్యానికి సాగిన కుట్రలను తిప్పికొట్టి ఇంతమంది ఇక్కడికి రావడం అంగన్వాడీల్లో చైతన్య స్ఫూర్తితోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతకు నిదర్శనమన్నారు. సిఎంకు ఇప్పటికే పలుమార్లు విన్నవించినా హామీలేగాని చర్యలు మాత్రం లేవని అన్నారు. తెలంగాణలో రూ.13,500 వేతనం ఇస్తున్నారని, సిఎం జగన్ హామీ ప్రకారం దానికి రూ.వెయ్యి కలిపి ఇవ్వాలని కోరారు. 2011 నుండి నిత్యాసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు అనేక రెట్లు పెరిగాయని, అయినా అప్పటి వేతనాలే ఇప్పటికీ అమలవుతున్నాయని చెప్పారు. గ్రాట్యుటీ, సమాన పనికి సమాన వేతనం, సెంటర్ల అద్దెలు, మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారికి సీనియార్టీ ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం స్పందించు కుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, కార్యకర్త మృతి చెందితే మట్టి ఖర్చులకు డబ్బులివ్వాలని కోరారు.

గొంతెమ్మ కోర్కెలేమీ కాదు

అంగన్వాడీలు అడుగుతున్నది గొంతెమ్మ కోర్కెలేమీ కాదని, చాలా న్యాయబద్ధమైన అంశాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణకు కార్యకర్తలు సొంత డబ్బులు పెట్టుకుంటున్నారని, యాప్ పేరుతో వేధింపుల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఇంత కష్టం చేస్తున్న వారికి 2017 నుండి బిల్లులు ఎందుకు పెండిగ్ పెట్టారని నిలదీశారు. వేతనంతో కూడిన వారాంతపు సెలవులు, మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు.

సంఘీభావం తెలుపుతున్న గుంటూరు విజయ్‌కుమార్, వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, నల్లపాటి రామచంద్రప్రసాద్

కుట్రలో భాగమే బడ్జెట్ కుదింపు

ఎన్నో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు తగదని రైతు సంఘం, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ అన్నారు. నిరసనకు మద్దతుగా వారు మాట్లాడుతూ ప్రతి పార్టీ తాము అధికారంలో ఉండగా తమకు అనుకూలమైన వారిని నియమించేందుకు ఉన్నవారిపై వేధింపులకు పాల్పడడం సాధారణమైందని విమర్శించారు. అంగన్వాడీల జోలికొస్తే సహించేది లేదని, అంగన్వాడీల పోరాటాలకు పూర్తి అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చనిపోతే వారి కుటుంబంలో పదవులు కట్టబెడుతున్నాయని, అదే అంగన్వాడీలు 40 ఏళ్లపాటు సేవలందించి చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఎందుకు అవకాశం ఇవ్వరని ప్రశ్నించారు. అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే బడ్జెట్‌లో నిధుల కోత పెడుతున్నారని, సమస్యలైనా చెప్పుకోవడానికి లేకుండా నిర్బంధం విధిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, జిల్లా ట్రెజరర్ ప్రసన్న మాట్లాడారు. ధర్నాకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ సంఘీభావం తెలిపారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, సిఐటియు నాయకులు సిలార్ మసూద్, వెంకటేశ్వరరాజు, పి.వెంకటేశ్వర్లు, శ్రీను, కె.రామారావు, కె.ఆంజనేయులు, మస్తాన్‌వలి, ఎం.ఆంజనేయులు, పద్మ, రమా, నిర్మల, షేక్ హజర, ఎస్.అహల్యా, సుజాత, డి.దేవకుమారి, ఉష, కవిత, నిర్మల పాల్గొన్నారు.